క్లుప్తంగా

రికార్డులు పరిశీలించిన డీఎస్పీ


విజయపురం పోలీసుస్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న నగరి డీఎస్పీ

విజయపురం: పోలీసు స్టేషన్‌ను నగరి డీఎస్పీ నరసింహమూర్తి గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం కావడంతో ఎలాంటి అక్రమ రవాణాలు జరగకుండా 24 గంటలు నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. అనతరం సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిధిలోని స్థితిగతులను ఎస్‌ఐ జయప్పను అడిగి తెలుసుకొన్నారు. ప్రజా ఫిర్యాదుల్లో జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, బాధితులకు తగు న్యాయం జరిగేలా పని చేయాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. సైబర్ నేరాలపై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు.

యువత రక్తదానం


శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకుడు

నగరి: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆలిండియా తౌహిద్ జమాత్, చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి వారు కలిసి రక్తదాన శిబిరం నిర్వహించారు. బస్టాండు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ 19వ రక్తదాన శిబిరంలో 51 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారు సమస్త మానవ ప్రాణులను కాపాడినవారవుతారన్న ప్రవక్త సందేశాన్ని అనుసరించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలిండియా తౌహిద్ జమాత్ వారు తెలిపారు. ప్రతి దాతకు ఒక మొక్కను ఇచ్చి దానిని నాటి పరిరక్షించాల్సిందిగా సూచించారు.

చిరుధాన్యాల వైపు రైతుల చూపు


పన్నూరులో సాగు చేసిన సజ్జ పంట

విజయపురం: తీవ్ర వర్షాభావ పరిస్థితులు అతివృష్టి, అనావృష్టితో అల్లాడుతున్న రైతులు సాగు విధానాన్ని మార్చుకుంటున్నారు. భూములను బీల్లుగా పెట్టలేక తక్కువ నీటితో సాగు అయ్యే సజ్జ సాగు వైపు ఆసక్తి చూపుతున్నారు. విజయపురం మండలంలో మొత్తం 240 హెక్టార్లలో సజ్జ సాగులో ఉంది. పన్నూరు, ఆలపాకం, మాధవరం, కాళికాపురం, కలియంబాకం, జగన్నాథపురం, ఎల్లసముంద్రం, తెల్లగుంట తదితర గ్రామాల్లో సజ్జ సాగు చేశారు. అంతే కాకుండా తక్కువ నీటితో అధిక దిగుబడితోపాటు ఆశించిన స్థాయిలో లాభం రావడంతో రైతులు ఈ సాగుపై ఆసక్తి చూపినట్లు అధికారులు అంటున్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నగరి: బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం పెళ్లకూరు చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీవేంకటేశ్వర అరవింద్ నేత్రాలయం వారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఈ శిబిరంలో వైద్య నిపుణులు కీర్తి, భావన వైద్య సేవలు అందించారు. 200 మంది హాజరై కంటి వైద్యపరీక్షలు చేసుకోగా వారిలో 53 మందికి ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు. 70 మందికి కంటి అద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ చాగణం గౌరీశంకర్, సీఈవో సీతారామనాయుడు, ఏవోలు కృష్ణ, అరవింద్ నేత్రాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డీటీకి ప్రశంసా పత్రం


ప్రశంసా పత్రం తీసుకుంటున్న విజయ్ కృష్ణ

గంగాధరనెల్లూరు: జీడీ నెల్లూరు రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కృష్ణ ప్రశంసా పత్రం అందుకున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం చిత్తూరులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

నగరి మున్సిపల్ కార్యాలయంలో వేడుకలు, నగరి కోర్టులో జెండా ఎగురవేస్తున్న జడ్జి, కార్యాలయం వద్ద చిన్నారులకు స్వీట్లు పంచుతున్న డీఎస్పీ, తడుకుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు, దామరపాకం గ్రామంలో జెండా ఆవిష్కరణ







జయహో... భారత్

- వాడవాడలా రెపరెపలాడిన జాతీయ పతాకం

నగరి: జయహో భారత్ నినాదం గ్రామ గ్రామాన మార్మోగింది. దేశభక్తి రగిలించేలా అన్ని ప్రాంతాల్లోనూ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ పీజీ నీలమేఘం జెండా ఎగురవేయగా కమిషనర్ మంజునాథ్ గౌడ్, వైస్ చైర్మన్లు బాలన్, వెంకటరత్నం రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. జూనియర్ సివిల్ మేజిస్ట్రేట్ కోర్టులో పుత్తూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సి.జానకి జెండా ఎగురవేయగా లాయర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ నరసింహమూర్తి జెండా ఎగురవేసి చిన్నారులకు చాక్లెట్లు పంచారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో వెంకటరెడ్డి జెండా ఎగురవేయగా తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఆర్వీ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు. తడుకుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ సభ్యులు గాంధీ జాతీయ పతాకాన్ని ఎగురవేయగా వైస్ ఎంపీపీ కన్నియప్ప, పాఠశాల కమిటీ అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఏరియా ఆస్పత్రి ఆవరణలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రభావతి జెండా ఎగురవేయగా, ఆర్ఎంవో, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ జెండా ఎగురవేయగా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. దామరపాకం గ్రామంలో గ్రామస్తులంతా కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు మెడల్స్, బహుమతులు అందజేశారు. స్వాతంత్య్ర సమర యోధుల వేషధారణలో వచ్చిన విద్యార్థులు అందరినీ అలరించారు.

శ్రీరంగరాజపురంలో...


శ్రీరంగరాజపురం: జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ సరిత

శ్రీరంగరాజపురం: మండల కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన జెండాను ఎంపీపీ సరిత ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమర్‌నాథ్, ఎంపీడీఓ మోహన్‌మురళి, ఏపీఎం రోజా, ఏపీఓ చంద్రశేఖర్, ఎంఈఓ అరుణాచలంరెడ్డి, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, ప్రజలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..


వెదురుకుప్పంలో జాతీయ జెండాకు వందనం

వెదురుకుప్పం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నాగరాణి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. వెదురుకుప్పం, పచ్చికాపల్లం జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ఇతర పాఠశాలల్లోనూ ఎస్ఎంసీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చవటగుంట డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ అన్నపూర్ణశారద ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణతో ర్యాలీ చేపట్టారు. బొమ్మయ్యపల్లెలో సర్పంచ్ గోవిందయ్య పిల్లలకు అభ్యసనా సామగ్రి పంపిణీ చేశారు.

విజయపురంలో...

విజయపురం: మండలంలో 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీవో, పోలీసుస్టేషన్, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండా ఎగరవేశారు. తహసీల్దార్ కిరణ్, వైస్ ఎంపీపీ బాలాజీ, ఎస్ఐ జయప్ప జెండా ఎగర వేశారు. పన్నూరు సబ్‌స్టేషన్‌లో రెయిన్‌బో ప్రైవేటు కళాశాలలో విద్యార్థులు చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది.

నింద్రలో...

నింద్ర: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రమైన నింద్ర ఎంపీడీఓ కార్యలయంలో ఎంపీపీ దీప జాతీయ జెండాను ఎరుగవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శేషగిరిరావు, పోలీస్ కార్యాలయంలో సీఐ సుబ్బిరామిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించారు. మండలంలోని వివిధ సచివాలయాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు జెండాను ఎగురవేశారు.

పెనుమూరులో...

పెనుమూరు(కార్వేటినగరం): ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మహాసముద్రం హేమలతారెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాతంత్య్ర సమర యోధులను స్మరించుకున్నారు. జాతీయ మానవ హక్కుల మండలి కార్యాలయం వద్ద బుల్లెట్ రవి కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో కూడా స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విడిదిపల్లి ప్రాథమిక పాఠశాలలో బీజేపీ మండల అధ్యక్షుడు గుత్తా వాసుదేవనాయుడు నోటు పుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఎంపీడీఓ నీలకంఠేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కోదండన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో...


కార్వేటినగరం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ పతాకం ఆవిష్కరణ

కార్వేటినగరం: మండల పరిషత్ కార్యాలయం, మండల తహసీల్దార్ కార్యాలయం, వెలుగు కార్యాలయం, మండల విద్యాశాఖ కార్యాలయంలో కార్వేటినగరం పంచాయతీ కార్యాలయం, జిల్లా విద్యా శిక్షణా సంస్థ(డైట్), పోలీస్‌స్టేషన్, శ్రీలక్ష్మీ నరసింహ కళాశాల, ప్రభుత్వ డిగ్రీకళాశాల వద్ద ఎంపీపీ లత, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనుంజయవర్మ, ఇన్‌చార్జి లక్ష్మీపతి, ఎంఈఓ–2 మనోజ్‌కుమార్, ఈఓ పీఎస్ మణి ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాని ఆవిష్కరించారు. కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పలువురు పాల్గొన్నారు.

జీడీ నెల్లూరులో...

గంగాధరనెల్లూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అనిత, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల్లో, వీరకనెల్లూరు గ్రామంలోని వీరక్కకోటపై ఎమ్మెల్యే డాక్టర్ థామస్ జాతీయ జెండా ఎగరవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్, పోలీస్ స్టేషన్లో సీఐ లక్ష్మన్న, ఎమ్మార్సీ కేంద్రంలో ఎంఈఓ ఆంజనేయులు శెట్టి, గంగాధరనెల్లూరు పీహెచ్‌సీలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ రాజా, ఎట్టేరి, 100 గొల్లపల్లె జైన్ ఫ్యాక్టరీలో జీడీ నెల్లూరు సర్పంచ్ వీసీ సుబ్రమణ్యం, మేనేజర్ సమీర్ శర్మ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కమిటీ చైర్మన్‌లు జాతీయ జెండాను ఎగురవేసి, వందనం సమర్పించారు. బాలగంగనపల్లి ఉర్దూ మదరసాలో విద్యార్థులు జెండా ఎగురవేశారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ రాఘువేంద్ర రాజు, సీడీపీఓ వినతశ్రీ పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

పాలసముద్రం: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ ఎస్.శ్యామల, పీహెచ్‌సీ కమిటీ చెర్మన్ ఎస్.శివప్రకాష్‌రాజు, ఏఓ విద్యావతి స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పించారు. తహసీల్దార్ అరుణకుమారి రెవెన్యూ కార్యాలయ ఎదుట మూడు రంగుల జెండాను ఎగురవేశారు. ఎస్ఐ భారతి పోలీస్‌స్టేషన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఐకేపీ కార్యాలయం ఎదుట ఏపీఎం ఫరీద్‌మస్తాన్, ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఎంఈఓ రాజేంద్రప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మోహన్‌క్రిష్ణ, సింగిల్‌విండో కార్యాలయంలో సీఈఓ వెంకటమునీ జాతీయ జెండాను ఎగుర వేశారు. తిరుమలరాజుపురం హైస్కూల్ విద్యార్థులు 30 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. శ్రీకావేరిరాజుపురం గ్రామ సచివాలయం ఎదుట వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, సర్పంచ్ గాలి మహేష్ బాబు విద్యార్థులకు విద్యాసామగ్రి, టిఫిన్ బాక్స్‌లు అందించారు. పాలసముద్రం సచివాలయ ఆవరణలో సర్పంచ్ అయ్యప్ప, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, ఎంపీటీసీ గోవింద రాజ్ ముఖ్వల జెండా ఎగురు వేశారు. త్తమ, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, డాక్టర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు ఎంపీపీ శ్యామల సొంత ఖర్చుతో బహుమతులు అందించారు.


అల్లూరి సీతారామరాజు వేషధారణలో చిన్నారి


తిరుమలరాజుపురం హైస్కూల్‌లో 30 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ


పెనుమూరులో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు


జీడీ నెల్లూరులో జెండా ఆవిష్కరణ


కార్వేటినగరం: మాజీ సైనికులను సన్మానిస్తున్న అధికారులు






ఎం.కొత్తూరులో బహుమతులు అందుకున్న విద్యార్థులు, విజయపురం: పోలీసు స్టేషన్ ఆవరణలో జెండా ఆవిష్కరణ, ఉన్నత పాఠశాల విద్యార్థినుల ప్రదర్శన, దేశభక్తి గీతానికి శ్రీహరిపురం విద్యార్థుల ప్రదర్శన, నింద్ర: అగరం సచివాలయంలో వేడుకలు






పాలసముద్రం: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జెండా వందనం, పాలసముద్రం: ఎస్‌కేఆర్ పురం సచివాలయంలో..., పాలసముద్రం: గ్రీన్ అంబాసిడర్లకు దుస్తులు పంపిణీ, విద్యార్థులకు బహుమతుల పంపిణీ, బాలగంగనపల్లి ఉర్దూ మదరసాలో జెండా వందనం

అగ్రపథాన పయనిస్తున్న భారత్


పుత్తూరు: గాంధీజీకి నివాళులర్పిస్తున్న జడ్జి రాఘవేంద్ర


పుత్తూరు: జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న డీఎస్పీ రవికుమార్

పుత్తూరు: స్వాతంత్య్రం వచ్చిన తర్వాత భారత్ అన్ని రంగాల్లోనూ అగ్రపథాన పయనిస్తోందని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి ఎస్.సి.రాఘవేంద్ర అన్నారు. మంగళవారం స్థానిక సబ్‌కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఎగుర వేసి 78వ స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డీఎస్పీ జి.రవికుమార్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఎస్ఐ వెంకటమోహన్, సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ హరి జాతీయ జెండాను ఎగుర వేశారు. వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. మాజీ సైనికుడు బి.గజేంద్రనాయుడును సన్మానించారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం వద్ద గౌరవాధ్యక్షుడు గుణశేఖర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు.

విద్యార్థులకు కెనరా బ్యాంక్ ఉపకార వేతనాలు

నగరి: విద్యాజ్యోతి పథకంలో నగరి కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మెరిట్ విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎస్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. బ్యాంకు సీనియర్ మేనేజర్ నాగభూషణం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


స్కాలర్ షిప్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఉత్తమ ఈఓపీఆర్డీగా లక్ష్మీపతి


జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఈఓపీఆర్డీ లక్ష్మీపతి

కార్వేటినగరం: ఉత్తమ ఈఓపీఆర్డీగా లక్ష్మీపతి గురువారం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఆయన్ను పలువురు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ లత మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించేవారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తోందన్నారు. మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ కూడా అవార్డును అందుకున్నారు. కానిస్టేబుల్ రాజ్‌కుమార్ కూడా జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ


నివాళులర్పిస్తున్న రాంప్రసాద్‌రెడ్డి

నింద్ర: మండలంలోని అగరం గ్రామ దళితవాడకు చెందిన వైఎస్ఆర్ సీపీ యువ నాయకుడు నవీన్ తండ్రి చంద్రశేఖర్(60) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మృతదేహానికి మాజీ మంత్రి రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంత్యక్రియలకు రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.10 వేలు అందించారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ చెల్లిమ్మ, నాయకులు సెల్వం తదితరులు పాల్గొన్నారు.

నేడు వరలక్ష్మీ వ్రతం పూజలు

వెదురుకుప్పం: డీఆర్ఎన్‌కండ్రిగ గ్రామ సమీపంలో ఉన్న అరుణగిరిపై కొలువైన జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున పూజలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు విశేషంగా హాజరు కావాలని కోరారు.

విద్యార్థులకు నగదు బహుమతులు


విద్యార్థినికి నగదు బహుమతి అందజేస్తున్న సర్పంచ్ శిల్ప

వెదురుకుప్పం: జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్థానిక సర్పంచ్ శిల్ప ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. సమావేశంలో సర్పంచ్ శిల్ప మాట్లాడుతూ విద్యే ప్రగతికి మూలాధారమని, ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. క్రమశిక్షణతో మెలిగి సమాజానికి, దేశ ప్రగతికి మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుకు ఉత్తమ అవార్డు


అవార్డు అందుకుంటున్న సురేష్

నగరి: సేంద్రియ వ్యవసాయంలో ఉత్తమ మోడల్ మేకర్‌గా నగరికి చెందిన సురేష్ అవార్డు అందుకున్నారు. గురువారం చిత్తూరులో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు.

గంగ జాతరను వైభవంగా నిర్వహిద్దాం

నగరి: గంగ జాతరను వైభవంగా నిర్వహిద్దామని గ్రామ సభలో జాతర నిర్వాహకులు తెలిపారు. గురువారం స్థానిక కరకంఠేశ్వర స్వామి ఆలయంలో గంగ జాతర నిర్వహణపై గ్రామ సభ నిర్వహించారు. గత ఏడాది జాతర నిర్వహణకు సంబంధిత జమా ఖర్చుల వివరాలను వివరిస్తూ గత ఏడాది నిల్వ ఉన్న మొత్తం, అమ్మవారికి అందిన కానుకలు, దాతలు అందించిన సహకారాలను నిర్వాహకులు చిరంజీవిరెడ్డి గ్రామసభ దృష్టికి తెచ్చారు. సెప్టెంబర్ 3వ తేదీన జాతర చాటింపు, 10, 11వ తేదీల్లో గంగ జాతర 13వ తేదీ గ్రామ దేవతల ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. గత ఏడాది దేశమ్మ దేవాలయం నిర్మాణంలో ఉన్నందున ఊరేగింపు కార్యక్రమం చేపట్టలేకపోయామని ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని గ్రామ పెద్దలు సూచించారు. నగరి జాతర జిల్లా స్థాయిలో ప్రాచుర్యం సంపాదించుకుందని ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహించుకుందామన్నారు. నిర్వహణకు సంబంధించి గ్రామస్తులు అందించిన సలహాలు, సూచనలు తప్పక పాటిస్తామన్నారు. జాతర పెద్దలు, పుర ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


గంగ జాతర గ్రామసభ